మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 51
పేజీలు : 3

ఆదివారం
07.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పవన్ కల్యాణ్ సరికొత్త వ్యూహం

### పిఠాపురంపై ఫుల్ ఫోకస్



**టి మీడియా, సెప్టెంబర్ 6,అమరావతి బ్యూరో:** నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? పార్టీకి ఎవరు బలం? ఎవరు నష్టం? భవిష్యత్తులో ఎలా ముందుకెళ్లాలనే దానిపై పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఆయన అమలుచేసిన ఆ కొత్త వ్యూహమేంటి?.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. 2024 ఎన్నికల్లో వంద శాతం విజయం సాధించి.. దేశ చరిత్రలోనే జనసేన రికార్డ్ సృష్టించింది. ఆ పార్టీ అధినేత పవన్.. పిఠాపురం వేదికగా అసెంబ్లీకి వెళ్లి డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉన్న పవన్.. నియోజకవర్గంపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టలేని పరిస్థితి. కార్యకర్తలకు సమయం కేటాయించడానికి కూడా వీలు పడటం లేదు. వీటిని అధిగమించేందుకు సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు పవన్. దీని కోసం గ్రామ కమిటీలు వేయాలని నిర్ణయించారు. నేతతో కార్యకర్త అనే పేరుతో కమిటీలు వేయబోతున్నారు.

**కొత్త, పాత నేతలతో కమిటీల ఏర్పాటు**

కొత్త, పాత నేతలతో ఈ కమిటీలు ఏర్పాటు కాబోతున్నాయి. గ్రామాన్ని బట్టి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. ఈ కమిటీల ఎంపిక బాధ్యతను నలుగురికి పార్టీ అప్పగించింది. అందులో ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఒకరు. పిఠాపురం అభివృద్ధితో పాటు కూటమి బలోపేతం కోసమే ఈ కమిటీ అని.. పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.నియోజకవర్గంలో నాయకులు, అధికారుల ప్రవర్తనను తెలుసుకునేందుకు కమిటీలు వేస్తున్నారు జనసేన అధినేత పవన్. ఈ కమిటీలను స్వయంగా పవనే మానిటరింగ్ చేస్తారు.








## సీఎం రేవంత్‌రెడ్డి

# గణపతి బప్పా మోరియా

• నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన • అన్ని విభాగాల సిబ్బంది కిఅభినందన

**టీ మీడియా, సెప్టెంబర్ 6,హైదరాబాద్ బ్యూరో :** హుస్సేన్‌సాగర్ వద్ద భక్తుల కోలాహలం మధ్య గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా జరుగుతుంటే అకస్మాత్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షెడ్యూల్? లేకుండా ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యమంత్రిని చూడగానే అక్కడున్న భక్తులు ఆశ్చర్యపోతూ అభివాదం చేశారు.గణేశ్? నిమజ్జనాలను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక పైనుంచి ప్రజలకు అభివాదం చేసిన సీఎం భక్తులతో కలిసి 'గణపతి బప్పా మోరియా' అని నినాదాలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనం ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం ఏర్పాట్ల గురించి సీఎంకు హైదరాబాద్? కలెక్టర్ హరిచందన దాసరి వివరించారు. విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని ఆయన అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. భక్తులు, సందర్శకులు ఇళ్లకు క్షేమంగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**సాదాసీదాగా ప్రత్యక్షమైన రేవంత్ రెడ్డి :** ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ట్యాంక్?బండ్? పరిసర ప్రాంతానికి సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్? రెడ్డి రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఫోటోలు దిగడానికి పోటీ పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా సాధారణంగా వచ్చి గణేశ్? నిమజ్జనాల తీరును ఎప్పుడూ పరిశీలించలేదని పలువురు చెబుతున్నారు. అనంతరం ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్?లోని తన నివాసానికి వెళ్లారు.మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. ట్యాంక్‌బండ్ మీదకు గణపతి విగ్రహాలు వేలాదిగా తరలివస్తున్నాయి. భక్తులతో హుస్సేన్‌సాగర్ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. జనసంద్రంగా ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలు మారాయి. ప్రధాన, చిన్నచిన్న చెరువుల్లోనూ గణేశ్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. మినీట్యాంక్ బండ్?గా పిలుచుకునే సరూర్‌నగర్ చెరువులోనూ వేలాది విగ్రహాల నిమజ్జనం అవుతున్నాయి. చెరువులతో పాటు బేబీపాండ్స్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు.ఎంజే మార్కెట్? మీదుగా గణనాథులు : హైదరాబాద్‌లో ఎంజే మార్కెట్ మీదుగా ట్యాంక్‌బండ్ వరకు గణేశ్ శోభాయాత్రలు కొనసాగుతున్నాయి. దీంతో గణేశ్ విగ్రహాల వాహనాలు, భక్తులతో రోడ్లు కిటకిటలాడుతున్నాయి. పలు ప్రాంతాల నుంచి వస్తున్న గణనాథులను ఎంజే మార్కెట్ మీదుగా పోలీసులు తరలిస్తున్నారు. బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర పాతబస్తీలో ఎంజే మార్కెట్ వద్దకు చేరుకుంది. హైదరాబాద్‌లో గణపతుల నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, సాయంత్రం వరకు బాలాపూర్ గణేశుడి నిమజ్జనం పూర్తవుతుందని వెల్లడించారు. రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 1.66 లక్షల గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారని, ఇప్పటి వరకు 80 వేల గణపతి విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యిందని ప్రకటించారు. ఇంకా 36 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తి కావాల్సి ఉందన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేక బలగాలు విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

## జీఎస్టీ 2.0పై...

# బీజేపీ స్పెషల్ ప్రచారం

• అన్ని రాష్ట్రాలకు నిర్మల థ్యాంక్యూ లెటర్
• జీఎస్టీలో కీలక సంస్కరణలపై ప్రచారం




**టీ మీడియా, సెప్టెంబర్ 6,ఢిల్లీ బ్యూరో :** వస్తు సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కీలక మార్పులు చేసినకేంద్రప్రభుత్వం, ఇప్పుడు కొత్త సంస్కరణల గురించి వ్యాపారులు సహా ప్రజలకు తెలియజేయడానికి దేశవ్యాప్తంగా ప్రచారం కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. సెప్టెంబరు 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి రానుండగా, దేశంలోని ప్రతి జిల్లాలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని తెలిపారు.జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. జీఎస్టీ సంస్కరణల గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలని మేం రాష్ట్రాలు, జిల్లాల్లోని మా యూనిట్లను కోరాం" అని పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని శనివారం తెలిపారు. ప్రతి జిల్లాలో జీఎస్టీ సంస్కరణల గురించి ప్రజలకు తెలియజేయడానికి 'చౌపల్స్' నిర్వహించాలని ప్లాన్ చేశామని చెప్పారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

జీఎస్టీ సంస్కరణలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వివిధ కార్యక్రమాలను బీజేపీ నిర్వహించనుందని బలూని చెప్పారు. సీనియర్ కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శుల విలేకరుల సమావేశాలు ప్రతి రాష్ట్రంలో కూడా జరుగుతాయని తెలిపారు. ఈ విషయంలో పార్టీ త్వరలో మరిన్ని వివరాలను పంచుకుంటుందని వెల్లడించారు. ప్రణాళికలను ప్రకటిస్తుందని చెప్పారు. మరోవైపు, జీఎస్‌టీ సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లేఖ రాశారు. పన్ను రేట్లను సవరించడంలో రాష్ట్రాలు భిన్న అభిప్రాయాలు తెలియజేశాయిని, అయినప్పటికీ ఏకాభిప్రాయానికి రావడం గొప్ప విషయమని అన్నారు. సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాలకు లేఖ రాసినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

## ఎర్రకోటలో...

# భారీ దొంగతనం

## - రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం



**టీ మీడియా, సెప్టెంబర్ 6,ఢిల్లీ బ్యూరో :** దిల్లీ ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు. పూజ కోసం తీసుకొచ్చిన కలశాలు కనిపించడం లేదని వ్యాపారవేత్త ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తీసుకువచ్చిన 760 గ్రాములు బంగారు కలశంతో పాటు, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు.దీంతో పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాను పరిశీలించారు. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజా సామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.పోలీసుల తెలిపిన ప్రకారం, వ్యాపారవేత్త సుధీర్ జైన్ రోజూ పూజ కోసం కలశం తీసుకువచ్చేవారు. గత మంగళవారం కూడా ఆయన కలశాన్ని తెచ్చారు. ఆ వేడుకలో లోక్‌సభా స్పీకర్ ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. అయితే ఆగస్టు 15కు ముందు కూడా ఇక్కడ భద్రతా ఉల్లంఘన జరిగింది. అంతుకుముందు ఆగస్టు 2న, అక్కడి భద్రతా సిబ్బంది డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. ఆ ఘటన తరువాత ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేశారు.ఎర్రకోటలో స్వాంత్రత్య వేడుకలకు ముందు తీవ్ర భద్రతా వైఫల్యం బయటపడింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఎర్రకోటలో స్పెషల్ డ్రిల్ నిర్వహించినట్లు దిల్లీ పోలీసులు తెలిపారు. అందులోభాగంగా కొందరు భద్రతాధికారులు సాధారణ వ్యక్తుల్లా డమ్మీ బాంబుతో ఎర్రకోటలోకి ప్రవేశించారు. అయితే, అక్కడ విధుల్లో ఉన్న అధికారులు ఆ డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. దీంతో వారిని సస్పెండ్ చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేశారు. సీనియర్ అధికారులు, స్వాట్ బృందాలతో రెండంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఘటనతో దిల్లీ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను ముమ్మరం చేసి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## ప్రపంచ వ్యాప్తంగా...

# గణేష్ లడ్డూ వేలం..

### -ఆసక్తికరమైన సంప్రదాయాలకు వేదికలు





**టి మీడియా, సెప్టెంబర్ 6, ఢిల్లీ బ్యూరో :** ఇప్పటిక వరకు అత్యధికంగా..దేశవ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు భక్తులు. గణేశ్ ఉత్సవాలు కేవలం భక్తి, ఆరాధనతో పాటు మరిన్ని గా నిలుస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి ఉత్సవాలు, లడ్డూ వేలం పాటలు, నిమజ్జనం ప్రపంచ వ్యాప్తంగా అందరినీ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ లడ్డూ వేలం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. గణేష్ లడ్డూలను వేలం వేసే పండుగ సంప్రదాయం సరిహద్దులను దాటింది. విదేశాల్లోని తెలుగు సంఘాలు ఉత్సాహభరితమైన బిడ్డింగ్‌లో చేరాయి. కెనడా నుండి థాయిలాండ్, ఆస్ట్రేలియా వరకు, లడ్డూ వేలం సంఘాలను ఒకచోట చేర్చుతోంది. రికార్డు ధరలు పలికిన గణపతి చేతిలోని లడ్డూ వేలంపాటలు ఉత్సవాలకు మరింత ప్రాధాన్యతను, కవరేజీని తీసుకువస్తున్నాయి. గణేష్ లడ్డూ వేలం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. గణేష్ లడ్డూలను వేలం

మిగతా 3లో..



3లో..

## ఈ ఎరువు వాడితే

# యూరియాతో పనే లేదు

# సర్కారు మారినా వారు మారలే

• డీసీసీబీల్లో వేల కోట్లు అక్రమాలు

**టి మీడియా, సెప్టెంబర్ 6,అమరావతి బ్యూరో :**

వైఎస్సార్సీపీ హయాంలో సహకార శాఖలో జరిగిన అక్రమాలపై విచారణ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఐదేళ్లలో వైఎస్సార్సీపీ నేతలు, కొందరు అధికారులు సహకార సంఘాలు, డీసీసీబీ (జిల్లా సహకార కేంద్ర బ్యాంకు)లలో వేల కోట్ల రూపాయలు దోచేశారు. సహకార శాఖలో విచారణ కోసం ఏర్పాటైన సభా సంఘం ఇంకా పనిలోకి దిగలేదు. మరోవైపు అక్రమార్కులపై కొన్నిచోట్ల విచారణ మొదలైనా దాన్ని కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులే అడ్డుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు.వైఎస్సార్సీపీ నేతలు అధికారంలో ఉన్న ఐదేళ్లు సహకార రంగాన్ని పీల్చి పిప్పిచేశారు. అధిక శాతం సహకార సంఘాలు, డీసీసీబీల్లో బినామీ పేర్లతో రుణాలు తీసుకొని మింగేశారు. అది చూసి తామేమైనా తక్కువ తిన్నామా అంటూ మరికొన్ని జిల్లాల్లో సహకార శాఖ అధికారులూ దోపిడీకి గేట్లెత్తేశారు. వైఎస్సార్సీపీ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధులు, కొందరు అధికారులు వారికి కొమ్ముకాయడంతో విచారణ ఊసే లేకుండా చూశారు. కొందరిపై తూతూమంత్రంగా విచారణలు చేశారు. ఇలా అవినీతికి పాల్పడిన వైఎస్సార్సీపీ నేతల్లో కొందరు ఎన్నికల ముందు, మరికొందరు ఎన్నికల తర్వాత కూటమి పంచన చేరారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల అండతో తమపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్నిచోట్ల కీలక పదవులూ వారికే దక్కాయి. అసలు ఇది వైఎస్సార్సీపీ ప్రభుత్వమా, తమ సర్కారో అర్థం కావడం లేదని కూటమిలోని స్థానిక నేతలు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతస్థాయి నుంచి దిగువస్థాయి వరకు ఇప్పటికీ వైఎస్సార్సీపీ ఆధిపత్యమే కనిపిస్తోందంటూ గగ్గోలు పెడుతున్నారు.



**తూతూమంత్రంగా విచారణలు**

ఎక్కడైనా స్థానిక కూటమి పార్టీల నేతల ఒత్తిడితో అధికారులు విచారణకు ఆదేశించినా ఎమ్మెల్యేలు, మంత్రులు వెంటనే రంగంలోకి దిగి నిలుపుదల ఉత్తర్వులు ఇప్పిస్తున్నారు. లేదంటే అక్కడి యంత్రాంగం ద్వారా ఒత్తిడి తెచ్చి విచారణలను అడ్డుకుంటున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సహకార శాఖలో జరిగిన అక్రమాలపై విచారణకు ఏర్పాటైన సభాసంఘం ఇప్పటికీ రంగంలోకి దిగలేదు. సహకార శాఖ ఉన్నతాధికారులూ అక్రమాలపై చోద్యం చూస్తున్నారు. వైఎస్సార్సీపీ ఏరికోరి నియమించిన సహకార శాఖ కమిషనర్ అహ్మద్‌బాబు, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి సహా ఎంతోమంది ఇప్పటికీ కీలక స్థానాల్లో కొనసాగుతున్నారు. విచారణలు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విశాఖ, కాకినాడ జిల్లాల్లో కూటమి పార్టీల నాయకులే అప్పట్లో అక్రమాలకు పాల్పడిన వారికి వంతపాడారు. స్టే ఉత్తర్వులు కూడా ఇప్పించి విచారణ నిలిపేయించారు. ప్రకాశం జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాయలసీమ జిల్లాల్లోనూ వైసీపీ నేతలకు విస్తృత సహకారం అందుతోంది. అనకాపల్లి జిల్లాలోని జానకిరామపురం సొసైటీలో అవకతవకలపై విచారణ నిలుపుదల చేస్తూ ఈ ప్రభుత్వంలోనే ఉత్తర్వులు ఇచ్చారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం సొసైటీ పరిధిలోనూ ఇటీవల స్టే మంజూరైంది.

**పెద్ద ఎత్తున అక్రమాలు**

వైఎస్సార్సీపీ హయాంలో ఆప్కాబ్‌లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. వివిధ కార్పొరేషన్లకు రూ.16,000 కోట్లకు పైగా అక్రమంగా రుణాలను మంజూరు చేశారు. స్త్రీనిధి కార్పొరేషన్‌కు రూ. 13,000 కోట్లను ఇచ్చారు. నాబార్డు ద్వారా ఇచ్చిన నిధులతో కోర్ బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి. గోదాముల నిధులను సైతం దారి మళ్లించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే ఆప్కాబ్ ఎండీగా శ్రీనాథ్‌రెడ్డి నియమితులయ్యారు. అయితే నాబార్డు నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయన గడువు ముగిసినప్పటికీ తిరిగి వెళ్లలేదు. 2023 ఏప్రిల్‌లో పదవికి రాజీనామా చేశారు.అయితే వైఎస్సార్సీపీ సర్కారు మళ్లీ మూడేళ్ల కాలానికి ఆప్కాబ్ ఎండీగా ఆయననే నియమించడం గమనార్హం. ఇందులో రిజర్వు బ్యాంకు నిబంధనలు, ఆప్కాబ్ బైలాను పూర్తిగా పక్కన పెట్టేశారని కూటమి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఏపీలో 2,042 ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో కంప్యూటరీకరణ పూర్తయితే అక్రమాలు బయటపడతాయని రుణాలు, వాటికి వడ్డీ తదితర వివరాలనే నమోదు చేశారు.

**ప్రక్షాళన చేస్తేనే పరిష్కారం**

దీంతో బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నవారు, నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు వంటివేవీ బయటకు రాలేదు. ఒప్పంద సిబ్బందిని నియమించుకుని పీఏసీఎస్ సిబ్బందితోనే తూతూమంత్రంగా కంప్యూటరీకరణ ముగించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా డీసీసీబీ, పీఏసీఎస్ ప్రక్షాళన చేస్తేనే బినామీల బాగోతం బయటకొస్తుంది. అర్హులకు రుణాలు అందే అవకాశం ఉంటుంది.

## పింఛన్లు పెంచే వరకు ఉద్యమం

• మందకృష్ణ మాదిగ

**టీ మీడియా, సెప్టెంబర్ 6,తాండూర్ :**



తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడుతూనే ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు . శనివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో చేపట్టిన మహా గర్జన ( సన్నాహక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ. 200కు పెంచారని , దశలవారీగా ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటలతోనే 2014లో అన్ని పార్టీలు వేయి రూపాయల పెన్షన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాయని గుర్తు చేశారు. తమ పోరాటాల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు.అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ఎమ్మార్పీఎస్ ఒత్తిడితోనే రూ. 2 వేల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు 2023లో రూ. 4వేల పెన్షన్‌ను ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 21 నెల లైనా ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పెన్షన్ పెంపును విస్మరించడం సరికాదన్నారు. ఈ పెన్షన్ పెంపు చేపట్టే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, 20న మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం తోపాటు దశల వారి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి జిలకర శంకర్, నాయకులు గణేష్, ఉన్నారు.

## చేతబడి చేశాడని అనుమానం

### తండ్రిని హతమార్చిన కుమారుడు

**టీ మీడియా, సెప్టెంబర్ 6,నాగర్ కర్నూల్ :**

తన కూతురును చేతబడి చేసి చంపాడన్న అనుమానంతో తండ్రినే హత్య చేసిన ఘటన నాగర్? కర్నూల్? జిల్లా కల్వకుర్తి పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. ఈ నెల మూడో తేదీన హత్య జరగగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.చేతబడి చేశాడనే అనుమానంతో : పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, నాగర్? కర్నూల్?? జిల్లా కల్వకుర్తి పట్టణ పరిధిలోని వాసవి నగర్?కు చెందిన బాలయ్య(70) నివాసం ఉంటున్నాడు. అతనికి ఇద్దరు కుమారులు కాగా వారిలో చిన్నవాడు బీరయ్య. రెండు నెలల నెలల క్రితం బీరయ్య కుమార్తె (16) ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే తన కుమార్తె ఆత్మహత్య చేసుకోవడానికి కారణం తన తండ్రి బాలయ్య చేతబడి చేసి ఉంటాడని బీరయ్య అనుమాన పడ్డాడు. దీనితో తన తండ్రిపై పగ పెంచుకున్నాడు. హత్య జరగటానికి రెండు రోజుల ముందు తండ్రి బాలయ్య పశువులు బీరయ్య పొలంలో మేత మేస్తున్నాయని తండ్రి కొడుకుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో బీరయ్య తండ్రిపై మరింత కక్ష పెంచుకున్నాడు.

**వాగులో పారవేసి**

కాగా బుధవారం వారి పొలంలోనే బీరయ్య తన తండ్రిని కర్రతో తలపై మోది హత్య చేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం కలగకుండా బాలయ్య మృతదేహాన్ని తరలించేందుకు పన్నాగం వేశాడు. అచ్చంపేట మండలం రంగాపూర్?కు చెందిన తన బావమరిది కుమారుడి సహాయంతో కారు డిక్కీలోకి ఎక్కించారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు వంగూరు మండలం డిండి చింతపల్లి దుందుభి వాగులో మృతదేహాన్ని పడేశారు. అక్కడి నుంచి హైదరాబాద్?కు వెళ్లారు.



**ఇంటికి రాకపోవడంతో**

అప్పటికే బాలయ్య ఇంటికి రాకపోవడంతో భార్య చంద్రమ్మ పెద్ద కుమారుడు మల్లయ్య కంగారుపడ్డారు. అయితే తండాలో ఏదైనా పని మీద ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చని అనుకున్నారు. ఆరోజు ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడా తన ఆచూకీ కనిపించలేదు. అయితే సమీపంలో ఉన్న సోషల్? వెల్ఫేర్? బాలికల వసతిగృహంలోని సిబ్బందిని సంప్రదించి సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించారు. తర్వాత పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశారు.

**లభించిన మృతదేహం**

పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. బీరయ్యపై అనుమానం కలిగింది. గాలింపు అతనిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నేరం అంగీకరించాడు. పోలీసులు మృతదేహం కోసం రెండు రోజులపాటు దుందుభి వాగులో వెతకగా శుక్రవారం సాయంత్రం 8:30 సమయంలో ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరటికల్లు గ్రామం వద్ద తలలేని మొండెం లభించింది. ప్రస్తుతం తల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**అనుమానంతోనే ఇంతటి దారుణం**

ఈ ఘటనపై బాలయ్య భార్య చంద్రమ్మ స్పందించింది. తండ్రి కొడుకుల మధ్య ఎలాంటి ఆస్తి తగాదాలు లేవని ఉన్నదంతా పిల్లల కోసం ఇప్పటికే ఖర్చు చేశామని అన్నారు. కేవలం తన మనవరాలి చావుకు తన భర్త కారణమనే అనుమానంతో ఇదంతా చేసి ఉంటాడని ఆమె పేర్కొన్నారు.

# 13న మరో అల్పపీడనం

• తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు

**టి మీడియా, సెప్టెంబర్ 6,ఢిల్లీ బ్యూరో:**

బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పెరిగింది. కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రాబోయే బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని చెప్పింది. మరోవైపు మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా రాజస్థాన్, గుజరాత్ వైపు కదులుతూ ఆదివారం నాటికి



వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది.

**ఈదురుగాలులతో కూడిన వర్షం**

అనకాపల్లిలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. కొండకోపాక జాతీయ రహదారి వద్ద ఈదురు గాలులకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో వచ్చి చెట్టు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కోనసీమలోని పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు.

**సంతబొమ్మాళిలో 91.7 మిల్లీమీటర్ల వర్షం**

కోస్తా జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో మినహా ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 91.7, పలాసలో 79.7, టెక్కలిలో 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**విశాఖలో భారీ వర్షం - రోడ్లన్నీ జలమయం**

మరోవైపు బుధవారం విశాఖలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గాజువాకలోని బస్టాప్ చుట్టూ వరద చేరడంతో విద్యార్థులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద ప్రవహించడంతో రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి.

**మరి కొద్దిరోజుల పాటు వరద**

గోదావరిలో మరో కొద్దిరోజులపాటు తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగనున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు అల్పపీడనం ప్రభావంతో వరద కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద తగ్గుముఖం పట్టినా భద్రాచలం వద్ద తిరిగి పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు

## రూ.35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ

### 31 ఏళ్లుగా కొనసాగుతున్నవేలం పాట

• 1994 లో 450 రూపాయలతో మొదలు

**టి మీడియా, సెప్టెంబర్ 6, హైదరాబాద్ బ్యూరో :**






బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారిని ఆకర్షించే ఈ లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. 31 ఏళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగిన వేలం పాటలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో రూ.35 లక్షలకు ధర పలికింది. ఈసారి వ్టెలం పాటలో కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథగౌడ్ లడ్డూను దక్కించుకున్నారు.

**31 ఏళ్లుగా లడ్డూ వేలం పాట**

ఖైరతాబాద్ గణేశుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టిని ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి లంబోదరుడి చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరి సంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూశారు. 31 ఏళ్లుగా ఇక్కడ లడ్డూ వేలం పాట కొనసాగుతుంది. చాలా ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు ఉన్నప్పటికీ, ఇక్కడి వేలం పాటపై తరతరాలుగా ఆసక్తి కొనసాగింది.

**ఏ సంవత్సరంలో ఎంత పలికింది?**

2001 వరకు బాలాపూర్ లడ్డూ రూ.వేలల్లోనే పలికింది. 2002లో కందాడ మాధవ రెడ్డి పోటీపడి రూ.లక్షా రూ.5 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. ఆ తర్వాత ఏడాది నుంచి ఒక్కో రూ.లక్ష పెరుగుతూ వచ్చింది. 2007లో స్థానికుడు రఘునందన చారి రూ.4 లక్షల 15 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. అప్పటి వరకు ఒక్కో లక్ష పెరుగుతూ వచ్చిన లడ్డూ ధర, ఏకంగా రూ.2 లక్షలు దాటింది. 2015లో బాలాపూర్ లడ్డూ రూ.10 లక్షలు దాటి రికార్డు సృష్టించింది. కల్లెం మదన్ మోహన్ రెడ్డి రూ.10 లక్షల 32 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. 2016లో రూ.4 లక్షలు పెరిగింది. ఆ సంవత్సరం మేడ్చల్?కు చెందిన స్కైలాబ్ రెడ్డి రూ.14 లక్షల 65 వేలకి కైవసం చేసుకున్నారు.

**గతేడాది రూ.30 లక్షలు దాటిన వేలం పాట**

2021లో ఏపీ ఎమ్మెల్సీ రామేశ్ యాదవ్ నాదర్‌గుల్‌కు చెందిన మర్రి శశాంక్ రెడ్డితో కలిసి రూ.18 లక్షల 90 వేలకు బాలాపూర్ లడ్డూను కైవసం చేసుకున్నారు. ఏటా రూ.2 నుంచి రూ.3 లక్షలు పెరుగుతుందనుకున్న లడ్డూ ధర 2022లో ఏకంగా రూ.ఐదు లక్షలు పెరిగి రికార్డు సృష్టించింది. 2022లో రూ.24 లక్షల 60 వేలు పలికి భక్తులంతా మరోసారి బాలాపూర్ వైపు చూసేలా చేసింది. గతేడాది రూ.30 లక్షలు దాటింది.ఈ ఏడాదిలో రూ.35 లక్షలకు లడ్డూను కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథగౌడ్ దక్కించుకున్నాడు.

**వేలంపాట ద్వారా వచ్చే నగదుతో ఏం చేస్తారంటే?**

లడ్డూ వేలం పాట ద్వారా వచ్చే నగదును ఉత్సవ సమితి గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తుండటం ఇక్కడి మరో ప్రత్యేకత. ఇప్పటి వరకు రూ.1,60,87,970 ఖర్చు చేసినట్లు ఉత్సవ సమితి వెల్లడించింది. ఈ ఏడాది బాలాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణకు రూ.80 వేలు ఖర్చు చేసినట్లు ప్రకటించింది. గ్రామాభివృద్ధి కోసం వినియోగించిన నిధుల వివరాలతో ప్లెక్సీ ఏర్పాటు చేసి తమ పారదర్శకతను ఉత్సవ సమితి చాటుకుంటోంది.

**స్వర్ణగిరి ఆలయ నమూనాలో తీర్చిదిద్దిన మండపం :**

ఏటా చవితి పండుగను ఘనంగా జరుపుకోవడమే కాదు, బాలాపూర్‌కు వచ్చే భక్తులకు గణేశుడ్ని తనివి తీరా దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడంలో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఏటా ప్రత్యేకతను చాటుకుంటోంది. ఈ ఏడాది స్వర్ణగిరి ఆలయ నమూనాలో తీర్చిదిద్దిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ఎప్పుడూ లేనంతగా ఈసారి ప్రముఖుల తాకిడి బాలాపూర్ గణేశుడికి పెరిగింది.

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు పలువురు సినీ, వ్యాపార ప్రముఖులతో పాటు అధికారులు కుటుంబసమేతంగా తరలివచ్చి బాలాపూర్ గణేశుడి ఆశీస్సులు అందుకున్నారు. సామాన్య భక్తులు సైతం మొదటి రోజు నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అక్కడి పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఉత్సవ సమితి చివరి పూజ ముగిసిన తర్వాత బాలాపూర్ గణేశుడి ఊరేగింపు ప్రారంభమవుతుంది. గ్రామంలోని గడపగడపకు దర్శనమిచ్చిన అనంతరం లంబోదరుడు బొడ్రాయి కూడలికి చేరుకుంటారు. అక్కడ ఉత్సవ సమితి ముఖ్య అతిథులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల సమక్షంలో వేలం పాటను నిర్వహిస్తుంది. విజేతలకు లంబోదరుడి చేతిలో ఉన్న లడ్డూను అందించిన తర్వాత భక్తుల జయ జయ ద్వానాలు, కేరింతల మధ్య బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర వినాయక సాగరం వైపు కదులుతుంది.

## ఆర్టీసీ ప్రయాణానికి స్మార్ట్‌కార్డు

• జారీ చేసేందుకు కసరత్తు • తొలిదశలో విద్యార్థుల బస్‌పాస్‌లకు

**టి మీడియా, సెప్టెంబర్ 6, హైదరాబాద్ బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించే లక్ష్యంతో ఇప్పుడున్న బస్?పాస్?లకు బదులుగా స్మార్ట్?కార్డులను జారీ చేయాలని కసరత్తు చేస్తోంది. తొలి దశలో ఆర్టీసీ విద్యార్థుల బస్? పాస్?లను స్మార్ట్?కార్డుల రూపంలోకి మార్చాలని నిర్ణయించింది.

**మహిళా ప్రయాణికులకు స్మార్ట్‌కార్డులు**

విద్యార్థుల తర్వాత మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు ఈ స్మార్ట్? కార్డులను జారీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ స్మార్ట్?కార్డు అందుబాటులోకి వస్తే, మొత్తం డిజిటలైజ్? అవుతుంది. స్మార్ట్?కార్డుల జారీ విజయవంతం చేయడానికి టీజీఎస్ ఆర్టీసీ అధికారులు ఇతర రాష్ట్రాల్లో దీనికోసం అనుసరిస్తున్న విధానాల్ని అధ్యయనం చేస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్?ప్రదేశ్? వంటి రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సుల్లో స్మార్ట్?కార్డులు వినియోగంలో ఉన్నాయి.

**ఇకపై సులభంగా రెన్యువల్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల బస్?పాస్?ల సంఖ్య ఐదు లక్షలకు పైగా ఉంది. ప్రస్తుతం ఈ బస్?పాస్?లకు సంబంధిత బస్?పాస్? కౌంటర్లకు వెళ్లి రెన్యువల్? చేసుకోవాలి. స్మార్ట్?కార్డు పద్ధతి అమలులోకి వస్తే, ఈ సమస్యలన్నీ తీరిపోతాయి. ఇకపై మొబైల్ రీఛార్జ్ చేసుకున్నంత సులువుగా స్మార్ట్?కార్డు బస్?పాస్?ను రెన్యువల్? చేసుకునే అవకాశం ఉందని అర్టీసీ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. 'ప్రస్తుతం బెంగళూరు, ముంబయి, లక్నో నగరాల్లోని బస్సుల్లో స్మార్ట్?కార్డు విధానాల్లో ఎలాంటి ఫీచర్లు పెట్టారో అధ్యయనం చేస్తున్నాం. అదే మాదిరిగా ఈ విధానం ఇక్కడ అమల్లోకి వస్తే ఏ దారిలో ఎంతమంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు, ఏ విద్యార్థి ఎన్నిసార్లు బస్సు ఎక్కుతున్నారన్నది తెలుస్తుంది' అని వివరించారు. ఇప్పుడు రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలు ప్రస్తుతం ఆధార్? కార్డు చూపించి బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. స్మార్ట్?కార్డు అమలోకి వచ్చిన తర్వాత ఇక ఈ ఆధార్ అవసరం ఉండదు. ఈ స్మార్ట్? కార్డులు త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారులకు అందుబాటులోకి రానున్నాయి.


**స్మార్ట్‌కార్డు వల్ల ప్రయోజనాలు ఇవే**

ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడానికి టీజీఆర్టీసీ ఈ స్మార్ట్? కార్డులను ప్రవేశపెడుతోంది.బస్సుల్లో ప్రయాణించే సమయంలో ఈ స్మార్ట్? కార్డును స్వైప్? చేడయం ద్వారా జీరో ఫేర్? టిక్కెట్లను పొందే అవకాశం ఉంది.మహాలక్ష్మి పథకంతో మహిళలు, ఇతర ఉచిత ప్రయాణ లబ్ధిదారులు ఈ కార్డుల ద్వారా సులభంగా ఉచితంగా ప్రయాణించవచ్చు.ఈ స్మార్ట్?కార్డుల వల్ల ప్రయాణికులకు, ముఖ్యంగా విద్యార్థులకు అనేక ప్రయోజనాలున్నాయి.ఈ కార్డులను జారీ చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న కాగితపు టిక్కెట్లు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు.స్మార్ట్?కార్డును మెషిన్ వద్ద చూపించి సులభంగా ప్రయాణించవచ్చు.ఇకపై ఆర్టీసీ ప్రయాణికులకు చిల్లర సమస్య లేకుండా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్?కార్డును జారీ చేయాలని నిర్ణయించింది.స్మార్టు కార్డులు అందుబాటులోకి వస్తే మహిళలు ఆధార్? కార్డును వెంట తీసుకెళ్లవలసిన అవసరం ఉండదు. కార్డు చూపించి హాయిగా ఉచిత ప్రయాణం చేయవచ్చు.

## మాజీ ఉపరాష్ట్రపతికి మాజీ ఎమ్మెల్యే పెన్షన్

• నెలకు రూ.40 వేలకుపైగానే • ఆమోదించిన రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్

**టి మీడియా, సెప్టెంబర్ 6, రాజస్థాన్ :**



రాజస్థాన్ శాసనసభ మాజీ గా మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్? పెన్షన్ పొందేందుకు ఆమోదం లభించింది. దరఖాస్తు ప్రక్రియను ఇప్పటికే ఆయన పూర్తి చేయగా, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవ్‌నాని ఆమోదం తెలిపారు. అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి అందిన సమాచారం ప్రకారం, ఉప రాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్? రాజీనామాను ఆమోదించిన తేదీ నుంచి ఆయనకు పెన్షన్ పరిగణనలోకి వస్తుంది. దీంతో ఆయన ప్రతి నెలా మాజీ ఎమ్మెల్యే పెన్షన్?తోపాటు పలు సౌకర్యాలను పొందుతారు.

ధన్‌ఖడ్? 1993 నుంచి 1998 వరకు రాజస్థాన్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి జులై 2019 వరకు మాజీ ఎమ్మెల్యేగా పెన్షన్ పొందారు. కానీ జులై 2019లో బంగాల్? గవర్నర్?గా నియమితులవ్వడం వల్ల పెన్షన్ నిలిచిపోయింది. ఇప్పుడు ఉప రాష్ట్రపతి పదవి నుంచి వైదొలిగిన తర్వాత, ఆయన మళ్లీ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌ను తిరిగి పొందడానికి దరఖాస్తు చేసుకున్నారు. అన్ని లాంఛనాలను పూర్తి చేసిన తర్వాత అసెంబ్లీ సెక్రటేరియట్ ఇప్పుడు ఆయనకు పెన్షన్‌ను ఆమోదించింది.

**42 వేల రూపాయల పెన్షన్!**

ధన్?ఖడ్? మాజీ ఎమ్మెల్యేగా ప్రతి నెలా దాదాపు 42 వేల రూపాయల పెన్షన్ పొందుతారు. ఆయన ఒకసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అదే సమయంలో ఆయన వయసు ఇప్పుడు 75 సంవత్సరాలు. కాబట్టి 20 శాతం ఎక్కువ పెన్షన్ లభిస్తుంది. నెలకు 35 వేలకు 20 శాతం జోడించడం ద్వారా రూ.42 వేల పెన్షన్ లభిస్తుంది. ఎమ్మెల్యే పదవీకాలం పూర్తయిన వెంటనే మాజీ ఎమ్మెల్యే పెన్షన్ ప్రారంభమవుతుంది. కానీ రాజ్యాంగ పదవికి నామినేట్ చేస్తే పెన్షన్ ఆగిపోతుంది.

ఏదైనా జీతం అందుకునే పదవి పొందినప్పుడు, ఆ విషయాన్ని అసెంబ్లీ సెక్రటేరియట్‌కు వెంటనే తెలియజేస్తారు. ఆ తర్వాత పెన్షన్ ఆగిపోతుంది. ప్రభుత్వ పదవి నుంచి పదవీకాలం పూర్తయిన తర్వాత, అసెంబ్లీ సెక్రటేరియట్ నిర్దేశించిన ఫార్మాట్‌లో దరఖాస్తు చేసుకుని తెలియజేయాలి. ఆ తర్వాత పెన్షన్ మళ్లీ ప్రారంభమవుతుంది. జగదీప్ ధన్?ఖడ్ కూడా అదే ప్రక్రియ కింద దరఖాస్తు చేసుకున్నారు.

**మొత్తం మూడు పెన్షన్లు :** జగదీప్ ధన్‌ఖర్ ఇప్పుడు మాజీ ఉప రాష్ట్రపతి, మాజీ ఎంపీ ఫించన్లు కూడా మాజీ ఎమ్మెల్యే పెన్షన్?తోపాటు పొందుతారు. ఆయన 1989 నుంచి 1991 వరకు ఝుంఝును నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఉప రాష్ట్రపతిగా 2022 ఆగస్టు 11 నుంచి 2025 జులై 21వరకు ఉన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే పెన్షన్ నిబంధనల ప్రకారం, సదరు ప్రతినిధి మరణించిన తర్వాత, భార్యకు కుటుంబ పెన్షన్ లభిస్తుంది.

**ఎన్నో సౌకర్యాలు..మాజీ ఎమ్మెల్యేలకు :** ఆర్ జి హెచ్ ఎస్ కింద రిటైర్డ్ అధికారులతో సమానమైన ఉచిత చికిత్స సౌకర్యం లభిస్తుంది. మాజీ ఎమ్మెల్యే, ఆయనతోపాటు పాటు వచ్చే ఒక వ్యక్తికి రాజస్థాన్ రోడ్‌వేస్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం లభిస్తుంది. విదేశీ ప్రయాణానికి సంవత్సరంలో లక్ష రూపాయల వరకు ఛార్జీ అందుబాటులో ఉంది. డాక్ బంగ్లాలు, ప్రభుత్వ అతిథి గృహాల్లో ప్రతి నెలా 5 రోజులు రాయితీ ధరలకు బస చేయవచ్చు.

# ఈ ఎరువు వాడితే యూరియాతో పనే లేదు

- మొక్కల సమగ్ర పెరుగుదలకు దోహదం
- జాతీయ భద్రత కార్డు ఉన్నవారికి ఉచిత సరఫర



అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితులు, ఇతర కారణాల వల్ల తెలంగాణలో యూరియా కొరత ఏర్పడింది. దీనితో రాష్ట్రంలోని అన్నదాతల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో పడింది. కాగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వివిధ చోట్ల రైతులు ఎరువు దుకాణాలు, సహకార సంఘాల వద్ద క్యూ కడుతున్నారు. ఈ పరిస్థితులకు అనుగుణంగా పోలీసు సందోబస్తు ఏర్పాటు చేస్తోంది. అయితే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్? ప్రాంతంలోని అన్నదాతలు పెద్దగా ఇబ్బంది పడటం లేదు. ఇక్కడి చాలా మంది రైతులు గత కొన్నేళ్లుగా స్థానికంగానే పర్యావరణ హిత సహజ ఎరువును ఉత్పత్తి చేసి వినియోగిస్తున్నారు. దీనితో వారు యూరియాపై ఆధారపడటం తగ్గించేశారు. ఈ ఎరువును ఎలా తయారు చేస్తారు? దీని వల్ల రైతులకు కలిగే లాభాలు ఏమిటి అనే విషయాలపై "ఈటీవీ భారత్" ప్రత్యేక కథనం.

**టీ మీడియా, సెప్టెంబర్ 6,మెదక్ :**

### సహజ సిద్ధ మిశ్రమాలతో

గ్రామీణ ప్రాంతాల్లో సంవృద్ధిగా లభించే పశువుల పేడ, మేకల ఎరువు, వర్మీ కంపోస్టుల మిశ్రమంతో 'డీడీఎస్? – కేవీకే' సొంత బ్రాండ్ "ఎన్?రీచ్డ్? ఎకో ఫర్టిలైజర్?"(సమృద్ధ పర్యావరణ ఎరువు) పేరుతో పంపిణీ చేస్తున్నారు. దీనిని భూసార నిపుణుడు స్వామి పర్యవేక్షణలో తయారు చేస్తున్నారు. కేవీకేలో 30 కిలోల బస్తాలను విక్రయిస్తున్నారు. అయితే జాతీయ భద్రత కార్డు ఉన్నవారికి దీనిని ఉచితంగా అందజేస్తున్నారు. అది లేని వారికి నామమాత్రపు ధరకు అమ్ముతున్నారు.

### భూ సారాన్ని పెంచే సేంద్రియ ఎరువు

పొలంలో ఏ పంటైనా బాగా పండాలంటే అక్కడి భూమి సారవంతంగా ఉండాలి. అయితే గత కొన్నేళ్లగా రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల ప్రస్తుతం సాగు భూములు నిస్సారమై పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం అధికమైంది. భూమి సారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిని జహీరాబాద్? ప్రాంత రైతులు గుర్తించారు. దీనిలో భాగంగానే జహీరాబాద్? డీడీఎస్? – కృషి విజ్ఞాన కేంద్రం సమృద్ధ పర్యావరణ ఎరువుల తయారీపై దృష్టి సారించింది.

### మొక్కల సమగ్ర పెరుగుదలకు దోహదం

నిర్దేశిత సమృద్ధ ఎరువులో సేంద్రియ కార్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్?, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, ఇనుము, గంధకం, రాగి, జింక్? వంటివి తగిన మోతాదులో ఉంటాయి. పైగా వీటిలో సూక్ష్మపోషకాలు, స్థూల పోషకాలు, అతి సూక్ష్మకపోషకాలతో పాటు విటమిన్లు, కీటోన్లు, సేంద్రియ కర్బనాలు, హార్మోన్లు, ఎంజైములు ఉండటం వలన మొక్కల సమగ్ర పెరుగుదలకు ఈ ఎరువు ఎంతగానే దోహదపడుతుంది. ప్రతి సీజన్?లో కేవీకే యంత్రాంగం పది టన్నుల ఎరువును తయారు చేసి విక్రయిస్తోంది.

### రైతులకు అవగాహన

2016 సంవత్సరంలో కృషి విజ్ఞాన కేంద్రంలో సమృద్ధ పర్యావరణ ఎరువుల తయారీని ప్రారంభించామని కేవీకే జహీరాబాద్ మట్టి పరీక్షల నిపుణుడు స్వామి పేర్కొన్నారు. పొలాల్లో భూసారం పెంపొందించే లక్ష్యంతో ఈ కేవీకేలో సిద్ధం చేయడంతో పాటు ఎరువు తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యూరియా, కాంప్లెక్స్ రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఈ ప్రాంత రైతులు సమృద్ధ ఎరువును ఉపయోగిస్తున్నారని అన్నారు. రైతులు ముందుగా తమను సంప్రదిస్తే వారి అవసరాలకు అనుగుణంగా సరఫరా చేస్తామని తెలిపారు.

## ఎంపీ మిథున్‌రెడ్డికి

# మధ్యంతర బెయిల్



- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసి

**టి మీడియా, సెప్టెంబర్ 6,అమరావతి బ్యూరో:**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో పలువురికి బెయిల్ లభించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు బెయిల్ విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇక ఇదే కేసులో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేసేందుకు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని ఆదేశించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మిథున్‌రెడ్డి విడుదల అయ్యారు. మధ్యంతర బెయిల్‌పై విడుదలైన ఎంపీ మిథున్‌రెడ్డి.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన తర్వాత.. తిరిగి సరెండర్ కానున్నారు.ఏపీ లిక్కర్ కేసులో సిట్ అధికారులు బాలాజీ గోవిందప్పను మే 13న, ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిని మే 16న అరెస్ట్ చేశారు. ఈ కేసులో సీఎంఓ మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి ఏ31గా, మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఏ32గా, బాలాజీ గోవిందప్ప ఏ33గా ఉన్నారు. ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పకు బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు.. రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది.మిథున్ రెడ్డి జులై 19, 2025న విజయవాడలో సిట్ విచారణ కోసం హాజరైన తర్వాత అరెస్టయ్యారు. ఆయనను ఏసీబీ కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. సిట్ రిమాండ్ రిపోర్టులో మిథున్ రెడ్డిని ప్రధాన కుట్రదారుడుగా పేర్కొంది. ఆయన ఎక్సైజ్ పాలసీలో మార్పులు, డిస్టిలరీల నుంచి లంచాల సేకరణలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపించింది.

### చెవిరెడ్డి పిటిషన్ 10కి వాయిదా

ఇక ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ లభించింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారించిన ఏసీబీ కోర్టు.. దీనిపై తీర్పును ఈ నెల 10కి వాయిదా వేసింది. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణ ఈ నెల 9కి వాయిదా పడింది.

## ప్రపంచ వ్యాప్తంగా...

# గణేష్ లడ్డూ వేలం..

వేసే పండుగ సంప్రదాయం సరిహద్దులను దాటింది. విదేశాల్లోని తెలుగు సంఘాలు ఉత్సాహభరితమైన బిడ్డింగ్‌లో చేరాయి. కెనడా నుండి థాయిలాండ్, ఆస్ట్రేలియా వరకు, లడ్డూ వేలం సంఘాలను ఒకచోట చేర్చుతోంది. స్థానిక కరెన్సీలలో అద్భుతమైన మొత్తాలను పొందుతోంది. కెనడాలోని స్కార్‌బరోలో స్కార్‌బరో తెలుగు అసోసియేషన్ 10 కిలోల లడ్డూ వేలాన్ని నిర్వహించింది. ఫ్రెండ్స్ అసోసియేషన్ %వి%18,116 (సుమారు రూ. 15.1 లక్షలు)తో బిడ్‌ను గెలుచుకుంది. ఓక్‌విల్లే, మిస్సిసాగా, బారీ, మిల్టన్ వంటి కొన్ని ప్రదేశాలలో దాదాపు %వి%10,000 (రూ. 8.3 లక్షలు) వరకు వేలం జరిగింది. గణేష్ లడ్డూ వేలం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. గణేష్ లడ్డూలను వేలం వేసే పండుగ సంప్రదాయం సరిహద్దులను దాటింది. విదేశాల్లోని తెలుగు సంఘాలు ఉత్సాహభరితమైన బిడ్డింగ్‌లో చేరాయి. కెనడా నుండి థాయిలాండ్, ఆస్ట్రేలియా వరకు, లడ్డూ వేలం సంఘాలను ఒకచోట చేర్చుతోంది. స్థానిక కరెన్సీలలో అద్భుతమైన మొత్తాలను పొందుతోంది. కెనడాలోని స్కార్‌బరోలో స్కార్‌బరో తెలుగు అసోసియేషన్ 10 కిలోల లడ్డూ వేలాన్ని నిర్వహించింది. ఫ్రెండ్స్ అసోసియేషన్ %వి%18,116 (సుమారు రూ. 15.1 లక్షలు)తో బిడ్‌ను గెలుచుకుంది. ఓక్‌విల్లే, మిస్సిసాగా, బారీ, మిల్టన్ వంటి కొన్ని ప్రదేశాలలో దాదాపు %వి%10,000 (రూ. 8.3 లక్షలు) వరకు వేలం జరిగింది.బ్యాంకాక్‌లో కూడా గణేష్ లడ్డూ వేలం భక్తుల్లో కొత్త ఉత్సహాన్ని నింపింది. అక్కడ తెలుగు అసోసియేషన్ ఆఫ్ థాయిలాండ్ (%టాఇ%) నిర్వహించిన లడ్డూ వేలం 21,000 థాయ్ బాట్ (సుమారు రూ. 48,000)తో ముగిసింది. గెలిచిన బిడ్ ఆ కమ్యూనిటీ సభ్యుడు రవి రుద్రరామ్ నుండి వచ్చింది.బ్యాంకాక్‌లో కూడా గణేష్ లడ్డూ వేలం భక్తుల్లో కొత్త ఉత్సహాన్ని నింపింది. అక్కడ తెలుగు అసోసియేషన్ ఆఫ్ థాయిలాండ్ (%టాఇ%) నిర్వహించిన లడ్డూ వేలం 21,000 థాయ్ బాట్ (సుమారు రూ. 48,000)తో ముగిసింది. గెలిచిన బిడ్ ఆ కమ్యూనిటీ సభ్యుడు రవి రుద్రరామ్ నుండి వచ్చింది.ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో తెలుగు ఎన్ఆర్ఐ అసోసియేషన్ పోటీ బిడ్డింగ్‌తో లడ్డూ వేలాన్ని నిర్వహించింది. ప్రముఖ చలనచిత్ర పంపిణీదారు మోహన్ కమ్మ ఈ లడ్డూను 4,694 ఆస్ట్రేలియన్ డాలర్లకు (సుమారు రూ. 2.55 లక్షలు) దక్కించుకున్నారు.ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో తెలుగు ఎన్ఆర్ఐ అసోసియేషన్ పోటీ బిడ్డింగ్‌తో లడ్డూ వేలాన్ని నిర్వహించింది. ప్రముఖ చలనచిత్ర పంపిణీదారు మోహన్ కమ్మ ఈ లడ్డూను 4,694 ఆస్ట్రేలియన్ డాలర్లకు (సుమారు రూ. 2.55 లక్షలు) దక్కించుకున్నారు.రాయదుర్గంలోని మై హోమ్ భుజ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన వేలం అందరి దృష్టిని ఆకర్షించింది. గత సంవత్సరం రూ. 29 లక్షలకు బిడ్‌ను గెలుచుకున్న ఇల్లందు గణేష్ మరోసారి గణపతి చేతిలోని లడ్డూను సొంతం చేసుకున్నాడు. ఈసారి రూ. 51,07,777 ధర పలికింది. రాయదుర్గంలోని మై హోమ్ భుజ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన వేలం అందరి దృష్టిని ఆకర్షించింది. గత సంవత్సరం రూ. 29 లక్షలకు బిడ్‌ను గెలుచుకున్న ఇల్లందు గణేష్ మరోసారి గణపతి చేతిలోని లడ్డూను సొంతం చేసుకున్నాడు. ఈసారి రూ. 51,07,777 ధర పలికింది.అటు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో, మై హోమ్ అవతార్ నివాసితులు తమ వినాయకుడి లడ్డూ వేలాన్ని నిర్వహించారు. అక్కడ రవీందర్ రెడ్డి లడ్డూను రూ. 8.10 లక్షలకు పొందారు. కొండాపూర్‌లోని మీక్షి స్కై లాంజ్‌లో 5 కిలోల లడ్డూ రూ.14 లక్షలకు అమ్ముడైంది. ఒక రౌండ్ పోటీ బిడ్డింగ్ తర్వాత ఆ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి విజేతగా నిలిచాడు.అటు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో, మై హోమ్ అవతార్ నివాసితులు తమ వినాయకుడి లడ్డూ వేలాన్ని నిర్వహించారు. నార్సింగిలోని వెసెల్ల మెడోస్‌లో మరో 5 కిలోల లడ్డూ రూ.11,11,111 ధర పలికింది. దీనిని స్థానిక నివాసి నరేంద్ర రెడ్డి గెలుచుకున్నారు. వేలం రూ.7 లక్షలతో ప్రారంభమైంది. పాల్గొనేవారు భక్తి, ఉత్సాహంతో తమ బిడ్‌లను పెంచడంతో త్వరగా ఊపందుకుంది. చిన్న స్థాయిలో మారుతి నగర్‌లోని కట్టమైసమ ఆలయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూ వేలంలో రూ.80,000లకు ఒక భక్తుడు దక్కించుకున్నాడు.

## గురువే విద్యార్థులకు ఆదర్శ దైవం

**టీ మీడియా, అక్టోబర్ 06, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఈదునూరి సారంగరావు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాది వేస్తారని,గురువే విద్యార్థులకు ఆదర్శ దైవమని, గురువు చూపిన బాటలో విద్యార్థులు నడిచినట్లైతే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాది వేస్తారని,విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడానికి అహర్నిశలు నిర్విరామంగా కృషి చేస్తారని తెలిపారు.పాఠశాలలో విద్యను అభ్యస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సల్ల రమేష్,రామలక్ష్మి,రజిత,గౌతం కుమార్,శ్రావణి,పాల్గొన్నారు.

## ఐపిఎస్ నరహరిని కలిసిన ఓబిసి నాయకులు

**టి మీడియా,సెప్టెంబర్6,ధర్మారం:**



పరికిపండ్ల సత్యనారాయణ9వ, వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ కు చెందిన ఐఎఎస్ నరహరి మధ్యప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తన తండ్రి వర్ధంతి సందర్భంగా స్వగ్రామానికి చేరుకున్న ఐపిఎస్ నరహరిని ధర్మారం మండలంలోని ఓబీసీనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమలో ధర్మారంమండలం ఓబీసీనాయకులుగంధం మల్లయ్య,గాండ్లస్వామి, ఆవులమల్లయ్య,ఆకుల రాజేందర్, సాగంటికొండయ్య, లింగంపల్లిరమేష్,ఆవుల మల్లయ్య, ఆకులస్వామి, పొలంప్రసాద్, ఆకులవీరస్వామి, బాలసానిచంద్రమౌళి, ఆశనవేణిరాజ్కుమార్, తోడేటిమురళిగౌడ్, మామిడిశెట్టి శ్రీనివాస్, దాగేటికొమరయ్య, బొల్లం మల్లేశం, తాళ్లపల్లి సురేందర్ గౌడ్, రాజమల్లు, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు

**టీమీడియా, సెప్టెంబర్ 7,మేడ్చల్:**




దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిలాపూర్ 28వ వార్డులో సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాల్లో 11వ రోజు వినాయక నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు 28 వ వార్డు మాజీ కౌన్సిలర్ జోస్పిన్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు కమిటీ సభ్యులు అందరూ కలిసి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ, కాలనీవాసులు పెద్దలు, పిల్లలు అందరూ కలిసికట్టుగా మెదిలి వినాయకుని నిమర్ధనం చేసుకోవాలని తరతమ్యుం భేదం లేకుండా ఉండాలి అని అన్నారు, లడ్డు ఒక లక్ష యాభై వేల రూపాయలతో వేలంపాటలో పొందిన రాజు గౌడ్ కి లడ్డుని అందజేశారు అదేవిధంగా మరో లడ్డు వేలం పాటలో 17వేల రూపాయల తో పొందిన అశోక్ కి కమిటీ సభ్యులు అందజేశారు అదేవిధంగా మహిళలు కోలాటాల తో అల్లరించారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాజు గౌడ్, సెల్వా రెడ్డి తో పాటు సిద్ధి వినాయక కమిటీ సభ్యులు , పెద్దలు. మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి సమర్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదివారం మధ్యాహ్నం వరకునిమజ్జనాలు

- సీపీ ఆనంద్

**టీమీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్:**



నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. హుస్సేన్ సాగర్‌తో పాటు పలు చెరువుల వద్ద వినాయక నిమజ్జన వేడుకలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. డప్పు చప్పుళ్లు, భక్తి పాటలతో ఊరేగింపుగా వచ్చే వివిధ రూపాల గణనాథులను చూడ్డానికి రెండుకళ్లు సరిపోవుడం లేదు. ఈ నేపథ్యంలో నగర సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు..నగరంలో ఇంకా 4,700 విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందని సీపీ ఆనంద్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం వరకు నిమజ్జనాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరిగేలా తెలంగాణలోని పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకి దింపినట్లు సీపీ స్పష్టం చేశారు.

## కోనేరు పనులను సందర్శించిన మంత్రి సతీమణి

**టీ మీడియా, అక్టోబర్ 6, మక్తల్:**



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గ కేంద్రానికి చెందిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి కోనేరు పునరుద్ధీకరణ లో భాగంగా జరుగుతున్న పనులను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి వర్యులు డా" వాకిటి శ్రీహరి సతీమణి శ్రీమతి వాకిటి లలిత. గత కొన్ని ఏళ్లుగా చెత్తాచెదారంతో నిండి దుర్వేదంగా మారిన కోనేరు పునరుద్ధీకరణ పనులను సందర్శించిన అనంతరం అక్కడి కార్మికులకు పనుల నిమిత్తం చేతి గౌజ్లను షఉ పెద్ద హృదయంతో వితరణ చేసిన శ్రీమతి లలిత.అనంతరం మంత్రి సతీమణి కార్మికులతో మాట్లాడుతూ ఎంతో కష్టపడి పని చేస్తున్న మీకు ఎంత చేసినా తక్కువే మీ పనులలో భాగంగా మీరు కచ్చితంగా మా ఇంటికి భోజనానికి రావాలని ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,ఏ ఈ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్, పూజ శివ ,హేమ సుందర్, వాకిటి శ్యామ్ ,నాగరాజ్, ఓబ్లేష్ , కల్లూరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**టీ మీడియా ,అక్టోబర్ 6 , ఆత్మకూరు:**



ఆర్పి లకు కనీస వేతన చట్టం కింద నెలసరి వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు, ఆర్ పి ల ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు వినతి పత్రం అందజేశారు కనీస వేతన చట్టం అమలు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన ఆర్పీలకు అమలు చేయడం లేదని పేర్కొన్నారు ప్రస్తుతం ఇస్తున్న 6వేల తో కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు అలాగే గత ఆరు నెలలుగా ఆర్పీల వేతనాలు పెండింగ్లో ఉన్న పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు తక్షణమే పెండింగ్ వేతనాలు అమలు చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇస్తూ కనీస వేతన చట్టం అమలు చేయాలి ఈ కార్యక్రమంలో ఆర్పిలు వేణుగోపాల్, పల్లవి,స్వప్న అంజన, శ్రావణి, రేణుక చంద్రకళ, తో పాటు పలువురు పాల్గొన్నారు

## కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ రావు భేటీ

- కవిత ఆరోపణలపై చర్చలు

**టీమీడియా, సెప్టెంబర్ 6,సిద్దిపేట:**



ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో నాలుగు గంటల నుంచి చర్చలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు.తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# ముంబయిలో తీగ లాగితే హైదరాబాద్ డొంక కదిలింది

### -భారీ డ్రగ్ తయారీ ఫ్యాక్టరీ గుట్టురట్టు



**టి మీడియా, సెప్టెంబర్ 6, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ తయారీ యూనిట్ గుట్టురట్టయింది. ముంబయిలో అరెస్టైన ఓ బంగ్లాదేశ్ మహిళ కేసు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు కీలక ముఠాను హైదరాబాద్?లో అరెస్టు చేశారు. డ్రగ్స్ తయారీకి వినియోగించే 32 వేల లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న సిండికేట్‌పై మరిన్ని వివరాలు కోసం ముమ్మర విచారణ చేస్తున్నారు.

### 32 వేల లీటర్ల రసాయనాలు

మేడ్చల్ జిల్లా చర్లపల్లిలో పెద్ద ఎత్తున మాదక ద్రవ్యాల తయారీ కలకలం రేపింది. ఈ ఘటనలో మహారాష్ట్ర క్రైం బ్రాంచ్ పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. మెఫిడ్రిన్ డ్రగ్స్ తయారీలో వినియోగించే 32 వేల లీటర్ల రసాయనాలు, మిథైల్ఎనెడియాక్సీ మెథాంఫెటమైన్ అనే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యాక్టరీలో తయారైన మాదక ద్రవ్యాలను ఎక్స్‌టసీ, మోలీ, ఎక్స్‌టీసీ పేర్లతో దేశంలోని వివిధ ప్రాంతాలకు నిందితులు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

### పోలీసుల అదుపులోకి

నిందితులు తయారీదారులు, పంపిణీదారులను పట్టుకున్న పోలీసులు ప్రధాన నిందితులు ఫ్యాక్టరీ యజమాని శ్రీనివాస్ విజయ్ ఓలేటి, అతని భాగస్వామి తానాజీ పంఢరీ నాథ్ పట్వారీని అరెస్టు చేశారు. ఫ్యాక్టరీ నుంచి 5.79 కిలోల మెఫెడ్రిన్, 35వేల లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడి పదార్థం, 27 ఫోన్లు, 3 కార్లు, ఓ బైక్, డ్రగ్స్ తయారీ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

### బంగ్లాదేశ్? మహిళ వద్ద మాదక ద్రవ్యాలు

డ్రగ్స్ తయారీ దందాలో ముంబయిలో తీగ లాగితే హైదరాబాద్‌లో డొంక కదిలింది. ఆగస్టు 8న ముంబై మిరా భయందార్ పరిధిలో బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా మురాద్ షేక్ అలియాస్ మొల్లా అనే మహిళ వద్ద 105 గ్రాముల మెఫెడ్రిన్ మత్తు పదార్థం పట్టుబడింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఫాతిమా డ్రగ్ సరఫరాలో కీలకంగా ఉన్నట్లు గుర్తించారు.

### చర్లపల్లి నవోదయ కాలనీలో డ్రగ్స్

ఈ కేసులో ఫాతిమాతో పాటు 12 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు 23.97లక్షల నగదు, 178 గ్రాముల మెఫిడ్రిన్ స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు మాదక ద్రవ్యాలను తెలంగాణ నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన ముంబై పోలీసులు చర్లపల్లి నవోదయ కాలనీలో డ్రగ్స్ తయారీ ఫ్యాక్టరీ గుట్టు రట్టు చేశారు. విచారణలో దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్న సిండికేట్‌పై మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.యాంటి నార్కోటిక్? బ్యూరో సైతం మాదక ద్రవ్యాల తయారీ సరఫరా ఘటనలపై ఉక్కుపాదం మోపుతోంది. తెలంగాణ సీఎం రేవంత్? రెడ్డి మాదక ద్రవ్యాల విషయంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని పదే పదే పలు ప్రసంగాల్లో వెల్లడించిన సంగతి తెలిసిందే.

# జైలు నుంచి ఖైదీల పరారీ

### - పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**టి మీడియా, సెప్టెంబర్ 6,చోడవరం :** అనకాపల్లి జిల్లా చోడవరం సబ్ జైలులో శుక్రవారం సాయంత్రం జరిగిన రిమాండు ఖైదీల పరారీ ఘటనకు తెరపడింది. వార్డర్‌పై సుత్తితో దాడి చేసి, తాళాలు లాక్కొని ప్రధాన గేటు తెరిచి పారిపోయిన ఇద్దరు ఖైదీలను పోలీసులు తిరిగి అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి శనివారం నాటికి వారిని పట్టుకుని అనకాపల్లి జిల్లా పోలీసులకు అప్పగించారు. దీంతో ఒకరోజంతా కొనసాగిన ఉత్కంఠకు తెరపడినట్లైంది.







**ఘటన ఎలా జరిగింది?**

పోలీసుల వివరాల ప్రకారం, రిమాండు ఖైదీలైన నక్కా రవికుమార్, బెజవాడ రాములను శుక్రవారం సాయంత్రం ప్రతిరోజు మాదిరిగానే భోజనం తయారీ కోసం వంటగదికి తీసుకెళ్లారు. అయితే ఆ సమయంలో ఇద్దరూ ఒక్కసారిగా వంటగది నుంచి బయటకొచ్చి, చేతిలో సుత్తి పట్టుకుని వార్డర్ వి. వీర్రాజుపై దాడి చేశారు. వార్డర్‌ను గాయపరిచి, రాము ఆయన దగ్గర నుంచి తాళాలు లాక్కొని ప్రధాన ద్వారం తెరిచాడు. వెంటనే రవికుమార్, రాము ఇద్దరూ బయటకు పారిపోయారు.

**నిందితుల నేపథ్యం**

రవికుమార్: అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలో పింఛన్ నగదు కాజేశాడన్న ఆరోపణపై అరెస్టై రిమాండు ఖైదీగా ఉన్నాడు.

రాము: మాడుగుల పోలీస్‌స్టేషన్‌లో నమోదైన దొంగతనం కేసులో అరెస్టై జైలులో ఉన్నాడు.

**వార్డర్‌కి గాయాలు**

దాడిలో గాయపడిన వార్డర్ వీర్రాజుకు ప్రథమ చికిత్స అందించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు.

ఎస్పీ సమీక్ష: ఘటనపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెంటనే ఉపకారాగారానికి వెళ్లి భద్రతా లోపాలపై సమీక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

**గాలింపు చర్యల**

ఖైదీలు పరారైన వెంటనే పోలీసులు విశాఖ, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన రహదారుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించే ప్రయత్నం చేశారు.

**ఖైదీలు ఇలా దొరికారు**

క్రమంగా దర్యాప్తు ముమ్మరం చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు, శనివారం నాటికి ఇద్దరు ఖైదీలను పట్టుకోవడంలో విజయం సాధించారు. పరారైన నక్కా రవికుమార్, బెజవాడ రాములను అదుపులోకి తీసుకుని, అనకాపల్లి జిల్లా పోలీసులకు అప్పగించారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**భద్రతా చర్యలు కఠినతరం :** ఈ ఘటనతో జైలు భద్రతా వ్యవస్థపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఖైదీలు సుత్తి వంటి సాధనాన్ని ఎలా పొందగలిగారు? వంటగది నుంచి ప్రధాన ద్వారం దాకా ఎలా పారిపోయారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఒకరోజు పాటు కొనసాగిన ఉత్కంఠకు ముగింపు లభించినప్పటికీ, ఈ ఘటన జైలు భద్రతా లోపాలను బహిర్గతం చేసింది. ఖైదీలను పట్టుకోవడంలో పోలీసులు చురుకైన చర్యలు తీసుకున్నప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా అధికారులూ మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.